బోడుప్పల్ రామిరెడ్డి నగర్ కాలనీలో..





పీర్జాదిగూడలోని విష్ణుపురి కాలనీలో..





ఐజీ కాలనీ–చర్లపల్లి మార్గంలో గుంతలమయమైన రోడ్డు





రాంశంకర్‌నగర్‌లో గుంతలు తేలిన రోడ్డు

వాన కష్టాలు.. ఇన్నిన్ని కాదయా..!

బోడుప్పల్: ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ముంపునకు గురైన పలు ప్రాంతాల్లో గురువారం బోడుప్పల్ కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి పర్యటించారు. అల్మాస్‌కుంటను ఆయన కార్పొరేటర్లు అజయ్‌యాదవ్, కులకండ్ల హేమలతజంగారెడ్డితో కలిసి పర్యటించి స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఇబ్బందులు లేకుండా చూడాలని కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. అనంతరం మేయర్ సామల బుచ్చిరెడ్డితో కలిసి చెంగిచెర్లలోని మూడవ డివిజన్లో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్, మేయర్ మాట్లాడుతూ.. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ –040–27215959 సంప్రదించాలని కోరారు.

గుంతల రోడ్డుతో ఇబ్బందులు

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో సీసీ రోడ్డు పనులకు రూ.36 లక్షలు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదు. దీంతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు.

గుంతల రోడ్లతో తిప్పలు

రామంతాపూర్: భారీ వర్షాలకు రామంతాపూర్ పరిధిలోని రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. అడుగడుగునా గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. డివిజన్ పరిధిలోని రాంశంకర్‌నగర్ రోడ్డు, భరత్‌నగర్ రెండవ లైన్ వీధితో పాటు డీమార్ట్ నుంచి ఇంద్రిరానగర్, నెహ్రూనగర్‌కు వెళ్లే రోడ్లతో పాటు ఏడీఆర్ఎం ఆస్పత్రి నుంచి పాత రామంతాపూర్ వరకు వెళ్లే రోడ్డు గుంతలమయమైంది.

అతలాకుతలం.. అస్తవ్యస్తం

కాప్రా: భారీ వర్షాలతో కాప్రాలోని పలు కాలనీల్లో రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. ఎగువ కాలనీల నుంచి వస్తున్న వరదతో సాకేత్ కాలనీలోని రోడ్లపై పారుతున్న వరదతో చెరువులను తలపిస్తున్నాయి. పలు ఇళ్లలోకి వరద నీరు చేరి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి

హబ్సిగూడ: రవీంద్రనగర్‌లో గురువారం కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ వద్ద మ్యాన్‌హోల్స్ నుంచి డ్రైనేజీ పొంగి పారుతోందని, దీంతో విద్యార్థులు రోగాలకు గురవుతారన్నారు. వెంటనే అధికారులు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని ఆయన డిమాండ్ చేశారు.



పీర్జాదిగూడలోని విష్ణుపురి కాలనీలో..

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మల్కాజిగిరి: భారీ వర్షంతో మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్లలోని కాలనీలు జలమయమయ్యాయి. సఫిల్‌గూడలోని చెరువు పూర్తిగా నిండింది. చెరువును మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించామన్నారు.



కాప్రా సాకేత్ రోడ్డుపై వరద నీరు



చెంగిచర్లలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మేయర్, కమిషనర్



నాచారం అన్నపూర్ణ కాలనీలో గుంతలమయమైన రోడ్డు



భరత్‌నగర్‌లో తవ్వి వదిలేసిన రోడ్డు



ఎన్‌ఎండీసీ కాలనీలో..



చెరువును తలపిస్తున్న అల్వాల్ కావేరి కాలనీ



మల్లాపూర్: కార్తికేయనగర్‌లో నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్



కాలనీల్లో పర్యటిస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి



జలమయమైన షిరిడీనగర్ కాలనీ

ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధం

ఉప్పల్: భారీ వర్షాలు కురుస్తున్నందున జీహెచ్ఎంసీ ఉప్పల్ సర్కిల్ వ్యాప్తంగా ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉన్నట్లు ఉప్పల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్ తెలిపారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు నిరంతరం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వార్డుకు ఒక టీం చొప్పున ప్రతి టీంలో నలుగురు సిబ్బంది ఉండే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉప్పల్‌లో నాలుగు డివిజన్ల పరిధిలో వరద నిల్వ ఉండే ప్రాంతాలను నిత్యం సందర్శిస్తున్నట్లు తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు దాదాపుగా 10 వరకు పురాతన ఇళ్లను గుర్తించామని, అందరికీ నోటీసులు అందజేసినట్లు తెలిపారు. వరగంల్ హైవే, రామంతాపూర్ ఎండోమెంట్ కాలనీ, ఉప్పల్ మాడ్రన్ బేకరి వద్ద, ఉప్పల్ ఆదిత్య ఆస్పత్రి సమీపంలో నీరు నిల్వకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



ఉప్పల్ నల్ల చెరువు వద్ద వరద సాఫీగా వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్న డీసీ శ్రీనివాస్, ఈఈ నాగేందర్

వైభవంగా బోనాలు

ఉప్పల్: మహంకాళి అమ్మవారి బోనాలను ఉప్పల్ పట్టణ ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు మహంకాళి లక్ష్మణ్, నర్సింహ, రాజు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు వేముల సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వాగత వేదికపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



మహంకాళి ఆలయంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ గోవింద్‌రెడ్డి



టీడీపీ మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కందికంటి అశోక్ కుమార్‌గౌడ్



మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్



కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి



అమ్మవారిని దర్శించుకుంటున్న బండారి లక్ష్మారెడ్డి

ఎమ్మెల్యేను కలిసిన కాప్రా ఏసీపీ

హబ్సిగూడ: జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ నూతన అసిస్టెంట్ సిటీ ప్లానర్(ఏసీపీ) గిరిరాజ్ గురువారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో నాక్ ఇంజనీర్లు అశ్విని, యోగేశ్వర్‌రావు, చైన్‌మెన్ గంగాధర్ తదితరులు ఉన్నారు.

పరామర్శ



మల్లాపూర్: నాచారం డివిజన్ రాఘవేంద్రనగర్ కాలనీకి చెందిన మాజీ వార్డు కమిటీ సభ్యులు సంఘం యాదగిరి ఇటీవల ఆపరేషన్ కావడంతో బీఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. గ్రేటర్ బీఆర్ఎస్ నేత సాయిజెన్‌శేఖర్, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, లక్ష్మణ్, శేఖర్, వాసు, వినయ్ తదితరులు ఉన్నారు.

బాణసంచా గోడాన్‌లో అగ్ని ప్రమాదం

రామంతాపూర్: ఎండోమెంట్ కాలనీలోని జనావాసాల మధ్య ఉన్న ఓ గృహంలోని బాణసంచా నిలువ చేసిన ఉంచడంతో గురువారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో గదిలో నిలువ చేసిన టపాసులు దగ్ధమై దాదాపు రూ.2 లక్షల ఆస్తి నష్టం జరిగిందని గోడాన్ యజమాని తెలిపారు.

భారీ వర్షాలు.. అయినా చెరువు నిండదేమీ..?

- ఒకప్పుడు 180 ఎకరాల్లో విస్తరించిన కాప్రా చెరువు
- చాలావరకు కబ్జా కావడంతో ఆందోళనలో జనం
- ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్న స్థానికులు

కాప్రా: ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు, వాగులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. ఇటు భాగ్యనగరంలో కూడా జంట జలాశయాలతో పాటు చెరువులకు వరద పోటెత్తడంతో నిండుకుండలా మారాయి. కానీ కాప్రా చెరువు పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. ఏళ్లనాటి ఘనమైన చరిత్ర ఉన్న కాప్రా చెరువు కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. నగరంలో చెరువులన్నీ వరద నీటితో నిండితే.. కాప్రా చెరువుకు మాత్రం ఇప్పటికీ పూర్తిగా నిండలేదు. ఎగువన ఉన్న యాప్రాల్ చెరువు నుంచి వరదనీరు దిగువకు వస్తున్నా.. కాప్రా చెరువులోకి మాత్రం పూర్తిస్థాయిలో రావడంలేదు. వరదను మధ్యలో ఎక్కడో దారి మళ్లించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొంత మేరకు వచ్చిన నీరు తూముల ద్వారా వెళ్లిపోతోందని, వెంటనే ఈ తూములను సీల్ చేస్తే చెరువులో నీరు నిలుస్తుందని స్థానికులు అంటున్నారు. ఇదిలాగే కొనసాగితే రేపటి రోజు నీటి ఎద్దడి తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాప్రా చెరువు పరిస్థితిపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా చెరువు పరిస్థితి మారడం లేదని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి కూడా చూడటంలేదని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో చెరువు అభివృద్ధి కోసం చేపట్టిన పనులు మధ్యలోనే నిలిచిపోయి ప్రజాధనం మట్టిపాలైందని అంటున్నారు. ఒకప్పుడు 180 ఎకరాల్లో విస్తరించిన ఉన్న కాప్రా చెరువు చాలా వరకు కబ్జాకు గురైంది. ఇప్పుడు చెరువే కనుమరుగయ్యేలా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



కాప్రా చెరువు